# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
2 ఏప్రిల్ 2026


## చిన్నారుల బాటకు..
# కార్పొరేటర్ దంపతుల సాయం

**ఏండ్లుగా స్కూల్‌కు వెళ్లేందుకు అవస్థలు..**
**రూ.15వేల సొంత ఖర్చుతో**
**గ్రావెల్‌తో సమస్యకు పరిష్కారం**
**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న**
**కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి సాయికుమార్**
**కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు, ఉపాధ్యాయులు**




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్01(నినాదం)**

కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్‌లో ఉన్న దేగలమడుగు గ్రామం... చిన్నారి విద్యార్థుల కష్టాలను మౌనంగా భరించిన ప్రదేశం. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రోడ్డు కన్నా దిగువన ఉండటంతో, ప్రతి వర్షాకాలంలో పాఠశాల ప్రాంగణం మోకాలి లోతు నీటితో నిండిపోయి బురదమయంగా మారేది. పాఠశాలకు వెళ్లడం అంటే విద్యార్థులకు ఓ సవాలుగా మారేది; ఉపాధ్యాయులు సైతం లోనికి ప్రవేశించలేని పరిస్థితులు నెలకొనేవి. ఏళ్ల తరబడి ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినా, సమస్య పరిష్కారం కాలేదు. చిన్నారుల విద్య కష్టాల్లోనే కొనసాగింది. కానీ ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికలు ఈ కథలో మలుపు తీసుకొచ్చాయి. స్థానికుల విజ్ఞప్తిని గౌరవించిన 21వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు చింతలపూడి శ్రావణి –సాయి కుమార్ ఎన్నికల సమయంలో పాఠశాల మౌలిక వసతులను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని మాటల్లోనే కాకుండా కార్యరూపంలో చూపించారు. తమ సొంత ఖర్చులతో సుమారు రూ.15,000 విలువైన గ్రావెల్‌ను పాఠశాల ప్రాంగణంలో పోసి, బురద సమస్యకు తాత్కాలిక పరిష్కారం కల్పించారు. ఈ చర్యతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇకపై సులభంగా పాఠశాలకు చేరుకునే మార్గం ఏర్పడింది. ఇది కేవలం ఒక చిన్న అభివృద్ధి పనిగా కనిపించినా, ఇందులో ఉన్న మానవీయ కోణం గొప్పది. పిల్లల విద్యను కాపాడాలనే బాధ్యత, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే రాజకీయ నైతికత ఈ రెండు విలువలను ఈ దంపతులు ఆచరణలో చూపించారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు కార్పొరేటర్ దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, "మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకులు ఇంకా ఉన్నారనే నమ్మకం కలిగించారు" అని అభినందించారు. పెద్ద ప్రాజెక్టులు కాదు, చిన్న సమస్యల పరిష్కారమే ప్రజల జీవితాల్లో పెద్ద మార్పును తీసుకువస్తుంది అని ఈ సంఘటన మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది.

## సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో
# చిన్నారులకు అక్షరాభ్యాసం

**అక్షరాభ్యాసం తోనే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు... సర్పంచ్**




**అశ్వాపురం, ఏప్రిల్ 1( నినాదం):**

చిన్నారుల విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయించే అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలోని బిజీ కొత్తూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ మర్రి సంధ్య చేతుల మీదుగా బాలబాలికలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, అక్షరాభ్యాసం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందుతుందని తెలిపారు. గ్రామంలో ప్రతి చిన్నారి విద్యాబోధనలో ముందుండేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. అంగన్వాడి టీచర్ శైలజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు సంప్రదాయ పద్ధతిలో అక్షరాలను రాయిస్తూ విద్య ప్రారంభం చేశారు. చిన్నారుల ఆనందం, తల్లిదండ్రుల ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, గ్రామ మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని చిన్నారులకు ఆశీర్వదించారు. గ్రామ స్థాయిలో ఇలాంటి విద్యా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యాపై అవగాహన పెంపొందుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం కల్పించాలి

**ఎమ్మెల్సీ విజయశాంతి వ్యాఖ్యలకు మద్దతుగా పాలాభిషేకం**

**నల్లబెల్లి, ఏప్రిల్ 1 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం, ఆర్థిక భరోసా కల్పించాలని శాసనమండలిలో చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆవరణంలో విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం ద్వారా తమ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో అనేక మంది తమ ప్రాణాలను అర్పించారని, మరెందరో తమ వ్యక్తిగత జీవితాలను పక్కనబెట్టి ఆర్థిక, సామాజికంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉద్యమకారులను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు ₹25,000 పింఛన్ వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా వారికి ఆత్మస్థైర్యం కల్పించవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభిస్తే ప్రజల్లో మంచి పేరు పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికిరత్నం మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, నాయకులు ప్రకాష్, బొమ్మ కంటి అనిల్, ముచింపుల గ్రామ ఉపసర్పంచ్ బొట్ల దయాకర్ మాదిగ, వార్డు సభ్యులు పెద్ద బోయిన రాజన్న రాజు, తెలంగాణ ఉద్యమకారులు మామిళ్ల పెద్ద ఐలయ్య, బొట్ల నరేష్, రవి తదితరులుపాల్గొన్నారు.




## ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం అండగా నిలిచే భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**శాసనసభ్యులు కాలే యాదయ్య**

**చేవెళ్ల ఏప్రిల్ 01(నినాదం):-**

చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 24 మంది లబ్దిదారులకు 10 లక్షల 40వేల రూపాయల విలువ గల చెక్కులను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కార్మిక వ్యతిరేక నాలుగు
## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**మధిర, ఏప్రిల్ 1(నినాదం):**

కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని దేశవ్యాప్త ఏప్రిల్ 1న నిర్వహించిన బ్లాక్ డే కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నం భోజన కార్మికులు, వివిధ రంగాలకు సంబంధించిన పలువురు కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమలు పరచాలని సిద్ధం చేసిందని, దానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తమ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని అన్నారు. ఆ రీతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను అమలు పరచాల వద్దా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేసిందని అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటంలోకి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో ఆర్గనైజేషన్ దూదిగం బసవయ్య, బేతి శ్రీనివాసరావు, గంతాల నాగేశ్వరరావు, నంద్రు సుధారాణి, హైమావతి, విజయలక్ష్మి, దూదిగం శ్రీను, రామకృష్ణ, నక్క పుల్లారావు, చిన్నా, నగేష్, ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, వివిధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదోడి ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి**

**దమ్మపేట, ఏప్రిల్ 1(నినాదం):**

మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో పొట్ట రాముడుకి మంజూరైనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేదలైన అర్హులందరికీ ఇందిరమ్మ ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన రీతిలో పూర్తి నిర్మాణం చేపట్టిందని, పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అంతే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా వస్తాయని తెలిపారు.
అనంతరం కాక రమేష్ మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో సకాలంలో లబ్ధిదారులకు బిల్లులు అందిస్తూ పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరు పేదలైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు, 7వ వార్డు సభ్యురాలు కాకా సీత, పంచాయతీ సెక్రటరీ పృథ్వి, తాపీ మేస్త్రీ కాక శ్రీను, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై
# వెంటనే కఠిన చర్యలు చేపట్టాలి

**బాల్కొండ బిజెపి నాయకుల డిమాండ్**




**ఆర్మూర్, ఏప్రిల్-1( నినాదం):**

బాల్కొండ మండల కేంద్రంలో గల గుట్ట మీది అంజన్న ఆలయం ముందు గల ప్రభుత్వ, దేవాలయ స్థలాలను కబ్జాలు చేసుకొని, అక్రమ నిర్మాణాలను చేపడుతున్న పనులను వెంటనే అడ్డుకొని వెంటనే నిలిపివేయాలని, అక్రమ కబ్జాదారులను, అక్రమ నిర్మాణదారులపై స్థానిక జిపి పాలకవర్గ సభ్యులు, మండల అధికారులు వెంటనే జోక్యం చేసుకొని నిలిపివేయాలని బాల్కొండ మండల బిజెపి అధ్యక్షులు అంబటి నవీన్, మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రోజున బాల్కొండ గుట్ట మీద అంజన్న గుడి ముందు గల స్థలాన్ని కబ్జాకు గురిచేసి, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో, బాల్కొండ మండల బిజెపి పార్టీ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మండల నాయకులు బాల్కొండ జి.పి. కార్యాలయం ముందు హిందూ దేవాలయాల స్థలాలపై, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తూ, వల్ల బిజెపి నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. హిందూ దేవాలయం గుడి ముందు స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా, అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారని, నిలిపివేయాలని, నిర్మాణం చేపట్టిన స్థలాలను కూల్చివేయాలని బాల్కొండ జిపి పాలకవర్గ సభ్యులకు, బాల్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అంబటి నవీన్, మండల బిజెపి నాయకులు వినతి పత్రాలు అందజేశారు. హనుమాన్ గుడి ముందు గల స్థలంపై, అక్రమ నిర్మాణాలపై, జిపి పాలకవర్గ సభ్యులు, మండల అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి దేవాలయ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వారు కోరారు. స్థలాలను కబ్జా చేయడమే కాకుండా, అనుమతి లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను జిపి పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి, సంబంధిత మండల అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, స్థలాలను కాపాడాలని వారు అధికారులకు విన్నవిస్తూ కోరారు. లేనియెడలబిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కాల రవి, భూసం సత్యనారాయణ, ఐటీ సెల్ మండల కన్వీనర్ కొత్తింటి రాకేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి, ఆరేపల్లి రవీందర్, మండల నాయకులు సుంకం శ్రీనివాస్, ఉట్నూరు రామ్ కిషన్, తోపారం అశోక్, లింగం, తోట నగేష్, ఆయా గ్రామాల బిజెపి నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా
# అన్నదాన కార్యక్రమాలు

**అశ్వాపురం, ఏప్రిల్ 1:( నినాదం):**

అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండలంలో భక్తి, సేవాభావాలు వెల్లివిరిసాయి. మండలంలోని పలు గ్రామాల్లో అయ్యప్ప భక్త బృందాల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మండల కేంద్రంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ఉదయం అయ్యప్ప స్వామికి గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.టి గ్రూప్స్ డైరెక్టర్ . పిచ్చేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వామ్యమై, అన్నదాన కార్యక్రమంలో సేవలు అందించారు.ఇదే సందర్భంగా మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా అయ్యప్ప భక్తులు సమిష్టిగా ముందుకొచ్చి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం విశేషం. భక్తులకు ప్రేమతో, ఆప్యాయతతో అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రత్యేకంగా మొండికుంట, మల్లెలమడుగు గ్రామా అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ మర్రి సంధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె సేవాభావాన్ని కొనియాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో యువత, మహిళలు, గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా సేవలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని సజావుగా కొనసాగించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ప్రజా పాలన–
# ప్రగతి ప్రణాళికకు శ్రీకారం

**నల్లబెల్లి మండలంలోని 29 గ్రామాల్లో గ్రామ సభలు**
**సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష – ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం**

**నల్లబెల్లి, ఏప్రిల్ 1 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మండలంలో విస్తృతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల అధికారులు వెల్లడించారు. ఈ గ్రామ సభల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించడంతో పాటు, వాటి అమలు పరిస్థితులను సమీక్షించనున్నారు. లబ్ధిదారుల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించి, పథకాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టడమే ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. గ్రామ సభల్లో రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలుకు బోనస్, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు తదితర కీలక పథకాలపై చర్చించనున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సేవలు వంటి అంశాలపై గ్రామస్థుల సూచనలుస్వీకరించనున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఈ గ్రామ సభలు ప్రజా పాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు ప్రజల నమ్మకాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఆయన కోరారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలకు స్థానిక స్థాయిలోనే పరిష్కారం కనుగొనే ఈ కార్యక్రమం గ్రామీణ అభివృద్ధికి కీలకంగా మారనుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## కొండాపురంలో
# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంతో గ్రామాభివృద్ధికి వేగం**
**ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారం – ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం**

**నల్లబెల్లి, ఏప్రిల్ 1 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మండలం లో కొండాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నర్సంపేట శాసనసభ్యులు సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరుకాగా, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ పనులను ప్రారంభించారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి పనులను ప్రారంభిస్తూ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి అవసరమైన రోడ్డు సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.గ్రామ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్ మాట్లాడుతూ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను సరైన విధంగా వినియోగించడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామస్థాయిలో ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే గ్రామీణ జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ఈ పనులు పూర్తయ్యాక గ్రామ ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందనిఅభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, మాజీ వర్కింగ్



ప్రెసిడెంట్ చరణ్ సింగ్, బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, మండల కార్యదర్శి జిల్లా మునీందర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గుండ్లపహాడ్ గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్, కొండలపల్లె సర్పంచ్ నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ నారాయణ, బత్తినీ మహేష్, గ్రామ కార్యదర్శి పృథ్వీ రాజు, ఉపసర్పంచ్ వెంకన్నతో పాటు కాంగ్రెస్ నాయకులు దేగల కృష్ణ, వేముల సంపత్ రెడ్డి, బొట్ల మొగిలి, రమణ, సదయ్య, రాజు, కల్తీ సాంబయ్య, కొమ్మారెడ్డి శ్రావణ్, లలిత, ఈసం విజయ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ రహదారి పనులు పూర్తయితే కొండాపురం గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం గణనీయంగామెరుగుపడనుంది. ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు, అత్యవసర సేవలకు ఈ రహదారి ఉపయోగకరంగా మారనుంది

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
2 ఏప్రిల్
2026

# బహుజనుల రాజ్యాధికార ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

SIR ను పాదదర్శకంగా చేపడతారా...?

బిజెపి నిరంతరం దేశ ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను తప్పించుకోవడానికే.

దళిత క్రైస్తవుల హక్కులను కాపాడాలి.

రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి.

ఆ ఎస్సై బాధితులపైనే కేసులు పెడుతున్నారు.

విద్యాశాఖాధికారి ప్రైవేటు పాఠశాలలకు కీలుబొమ్మ

జిల్లాలో శాంతిభద్రతలు విఫలమయ్యాయి.

నాగర్ కర్నూల్ జిల్లా బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 01 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో బుధవారం బీఎస్పీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడ తమ వ్యక్తిగత కుటుంబ జీవితాన్ని దేశం కోసం త్యాగం చేసి దేశ ప్రజలకు కుల మత లింగ వర్గ ప్రాంత వివక్షతలకు అతీతంగా ఓటు హక్కును కల్పిస్తే పేదలకు ఓటు ఉండడం ఇష్టం లేని బీజేపీ ప్రభుత్వం జాతీయ ఓటర్ జాబితాల సమగ్ర సర్వే ను పాదదర్శకంగా చేపడుతుందనే నమ్మకం తమకు లేదని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక సి.ఏ.ఏ. ఎన్ ఆర్ సి ఇప్పుడు అనే పేర్లతో నిరంతరం దేశ ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తుందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వానికి కులమత ఘర్షణలు ఎందుకని ప్ర దేశ పౌరులంతా దేశస్తులు కాదా అంటూ ప్రశ్నించారు SIR వల్ల గుజరాత్ బీహార్ ఉత్తరప్రదేశ్ పశ్చిమబెంగాల్ కేరళ రాష్ట్రాలలో కోట్లాదిమంది తమ ఓట్లను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు అలా ఓట్లు కోల్పోయిన వ్యక్తుల్లో హిందువు ఓటర్లు లేరా అని ప్రశ్నించారు. ఎస్సీలు క్రైస్తవులుగా మారితే రాష్ట్రపతి ఉత్తర్వులను అనుసరించి సుప్రీంకోర్టు దళిత కుల హోదాను రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు ఈ చర్య వెనక బిజెపి ప్రభుత్వం హస్తముందని ఆరోపించారు. చర్చిలపై క్రైస్తవులపై దాడులు జరిపినప్పుడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం నుండి శిక్షలు తప్పించుకోవడానికి ఇలాంటి చట్టాలు పుట్టుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఎస్సీలకు క్రైస్తవ హోదా రద్దు అనే అంశం ఆర్టికల్ 14 15 17 25 లను ముల్లంగించడమే అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆర్డర్స్ రద్దు చేసే చొరవ తీసుకొని దళిత క్రైస్తవుల హక్కులను కాపాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ ఎస్సై బాధితులపైనే కేసులు మోపుతూ వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారని ఊరుకొండ ఎస్సై శాఖపరమైన విచారణ చేపట్టాలన్నారు. తిమ్మాజిపేట ఎస్సై ఏసీబీకి దొరకడం ఏమైన చర్య అన్నారు పోలీస్ స్టేషన్లో అధికార పార్టీ నాయకుల అడ్డాగా మారాయి అన్నారు. అధికార పార్టీ నాయకుల నోటి మాటలు వాట్సప్ మెసేజ్లే ఎఫ్ ఐ ఆర్ లు అవుతున్నాయని ఆరోపించారు. జిల్లాలో వరుస హత్యలు అత్యాచారాలతో శాంతి భద్రతల లోపించాయని జిల్లాలో గంజాయి నివారణకు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని తూడుకుర్తి గ్రామంలో పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారి ప్రైవేటు విద్యాసంస్థల యజమానుల చేతుల్లో కీలుబొమ్మగా మారారని విమర్శించారు. అనుమతులు లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయని విద్యార్థి సంఘాలు వినతి పత్రాలు ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సంక్షేమ హాస్టల్స్ కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో పారిశుధ్యం పడకేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల బర్తడే లకు కస్తూర్బా గాంధీ పాఠశాలల్లోని విద్యార్థినిలను తీసుకువెళ్లడం ఏంటని మండిపడ్డారు. విద్యాధికారిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. మాదారం రేణుక ఎల్లమ్మ భూమి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 108 అంబులెన్స్ ల రూమ్ సమస్య పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ 14న మహబూబ్ నగర్ జిల్లాలో బహుజనుల రాజ్యాధికార ఆత్మగౌరవ సభను బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ ఇన్చార్జ్ అంతటి నాగన్న జిల్లా ఉపాధ్యక్షులు రామన్న నాయకులు మునిస్వామి పరశురాం నరసింహ రమేష్ శ్రీశైలం మధు ప్రశాంత్ శ్రీను భాస్కర్ రమేష్ రామచందర్ లు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడిగా పి.మాధవ్



**అల్వాల్, మే1(నినాదం) :** భారతీయ జనతా పార్టీకి ఎల్లవేళలా పార్టీకి. అందుబాటులో ఉంటూ నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తిస్తామని.. ఈమేరకు రానున్న ఎన్నికల్లో జిహెచ్ఎంసీతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని, పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం కృషి చేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన అల్వాల్ సర్కిల్ బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పరాంకుశం మాధవ్ పేర్కొన్నారు. బుధవారం అల్వాల్ లోఆయన విలేకరులతో మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించినందులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చింతలమాణిక్య రెడ్డి, శ్రీనివాస వర్మ, బిజెపి సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, దినకర్, రామ్ సింగ్, రవి, తదితరులు ఉన్నారు.

## చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా




**అల్వాల్, మే 1 (నినాదం) :** అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్వాల్ పరిధిలో గల కంపెనీ అవుట్లెట్లతో సహా 141 షాపులు ధర్నా నిర్వహించారు. బుధవారం రిటైల్ చికెన్ షాప్స్ లకు ఇచ్చే మార్జిన్ పెంచాలని డిమాండ్ చేస్తూ యాజమానూలు సమ్మె ప్రకటించడంతో ఈ బంద్ వల్ల చికెన్ బిర్యాని కబాబు చికెన్ సిక్స్టీ ఫైవ్ లాలీపాప్స్ ఫ్రైడ్ చికెన్ సరఫరా నిలిచిపోయింది బుధవారం అల్వాల్ లో నిర్వహించిన సమావేశంలో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ ఔట్లెట్లను నిలవధికంగా మూసి వేస్తున్నామన్నారు పెరుగుతున్న అద్దెలు మరియు కార్మికుల వేతనాలు విద్యుత్ బిల్లులు ప్రధాన చార్జీల వల్ల వ్యాపా ర కార్యకలాపాలు భారమయ్యాయి అన్నారు అదే సమయంలో కంపెనీలు సరైన లాభాలను అందించడంలో విఫలమయ్యాయని విమర్శించారు పౌల్ట్రీ కంపెనీలో రిటైర్లకు చెల్లించే లాభాలు మధ్యలోనే ఈ వివాదానికి మూలకారణం అన్నారు. గతంలో మార్జిన్ 35 నుంచి 40 ఇచ్చే వారిని ప్రస్తుత సమాజం 25 రూపాయలు తగ్గించాలని వాపోయారు ప్రస్తుతం కేజీ చికెన్ కు మార్జిన్ 40 చేయాలని డిమాండ్ చేశారు దుకాణాల అద్దెలు సిబ్బంది వేతనాలు వంటి ప్రాథమిక నిర్వహణ ఖర్చులు ఇంత తక్కువసరిపోదు అన్నారు ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో పెద్ద పౌల్ట్రీ సంస్థలు లాభాలు ఇవ్వకుండా ధరలను ఆ శాస్త్రీయమని ఆయన ఆరోపించారు వేసవిలో కోళ్ల ఉత్పత్తులు పడిపోగా నిర్వహణ ఖర్చులు పెరిగాయని తమ డిమాండ్లు నెరవేర్చ వరకు షట్టర్లను మూసివేయడం తప్ప తమకు మరో మార్గం లేదన్నారు. ఈ సమ్మెలో అల్వాల్ లో వివిధ రిటైల్ చికెన్ షాప్ యజమానులు సుదర్శన్ రెడ్డి, మహిపాల్రెడ్డి,. ఉపేందర్రెడ్డి,కొండల్.కృష్ణారెడ్డి.సిరాజుద్దీన్. ఫక్రుద్దీన్.నవీన్.నరేష్.తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ల అమలును నిలిపివేయాలి

పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కార్మిక సంఘాల ర్యాలీ







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (నినాదం) :** కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు, ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి హలో పూర్వం కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాశి కార్పొరేట్ సంస్థలకు, పెద్ద పెట్టుబడిదారులకు భారీ లాభాలు చేకూర్చే విధంగా కార్మికులను బానిసలుగా చేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. అందుకే 28 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు అత్యంత హానికరమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని, వీటిని రద్దు చేయాలని చాలా కాలం నుండి దేశంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించామన్నారు. ఎన్ని ఉద్యమాలు చేపట్టి, పోరాటాలు చేసినా కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా మారిందన్నారు. అయినా కానీ కేంద్ర ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకుండా లేబర్ కోడ్లను అమలు చేయడానికి పూనుకుందని 2026 ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తామని చెప్పినా ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతానికి ఈరోజు నుంచి అమలుకు వెనక్కి తగ్గడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే దేశంలో కార్మిక వర్గం అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారని, కనీస పని గంటలు అమలు చేయక, చేసిన పనికి కనీస వేతనం అందక కార్మిక చట్టాలను అమలు చేయక కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మికుల నడ్డి విరిచే చట్టాలతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా లేబర్ కోడ్లు అమలు చేస్తే కార్మికులు, యాజమాన్యాలతో సంప్రదింపుల హక్కును కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విద్య, వైద్యం, ఉపాధి రంగాల నుండి ప్రభుత్వాలు పూర్తిగా తప్పుకొని ప్రజలు జీవించే హక్కును కాలరాస్తున్నారని విమర్శించారు. కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపిని విమర్శిస్తూనే బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి సిద్ధమవుతుందని విమర్శించారు. కార్మికులకు అత్యంత ప్రమాదకరంగా మారిన లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులు, కర్షకులు ఐక్యమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, సిఐటియు, ఏఐటియుసి నాయకులు కే శీను, మల్లారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, మహేందర్, నర్సింహారెడ్డి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, మే1( నినాదం) :** అల్వాల్లోని మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించిన లేబర్ కార్డు పంపిణీ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా దరఖాస్తు చేసుకున్న కార్మికులకు లేబర్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని, లేబర్ కార్డు ద్వారా కార్మికులు పలు సంక్షేమ పథకాలు, భద్రతా ప్రయోజనాలు పొందగలరని తెలిపారు. ప్రతి అర్హత గల కార్మికుడు లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు తాను ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ ఏప్రిల్ 1(నినాదం) :** యాసంగి సీజన్లో రైతులు ఆరుగాలం కష్టించి నష్టంతో పండించిన దాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేలా, కనీసం రైతు భరోసా అయిన సకాలంలో వచ్చేలా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో పెట్టుబడులు పెరిగాయని, యూరియా సకాలంలో లభించలేదని దీంతో ఉత్పత్తి తగ్గిందన్నారు. రైస్ మిల్లర్లు రైతుల కష్టానష్టాలు, ఇబ్బందులు రైస్ మిల్లర్లు అర్థం చేసుకుని క్వింటాలు దాన్యానికి న్యాయంగా క్వింటాలుకి రూ.3000లు ధర ఇవ్వాలని ఆయన కోరారు. రైస్ మిల్లర్లు ధ్యాన్యం రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సీజన్లలో రైతుభరోసా డబ్బులు రైతులకు చెల్లించలేదని ఇప్పటికైనా ఇబ్బంది పడ్తున్న సన్నకారు, పేద, మధ్యతరగతి రైతులకు రైతుభరోసా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, సీఐటీయు నాయకులు ఎం. లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, జి. రాంచంద్రు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాతో మంచి ఫలితాలు



**వికారాబాద్, ఎప్రిల్ (నినాదం ):** ప్రజా క్షేత్రాల వద్ద సీ సీ కెమెరాల ఏర్పాటుతో మంచి ఫలితాలు ఉంటాయాని ఎస్ ఐ గిరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యాపారులతో సీ సీ కెమెరాల అవశ్యకతపై పోలీస్ స్టేషన్ ప్రాంగాణంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే స్థలాల్లో విధిగా సీ సీ కెమెరాల అవసరం ఉందని దీంతో ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. వ్యాపారులందరు కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కెమెరా లతో మంచి రక్షణ ఉంటుందని మూడోనేత్రంగా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామానికి కొత్త శోభ

సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్1 (నినాదం):** సిసి రోడ్ల నిర్మాణంతో గ్రా మానికి కొత్త శోభను సం తరించుకున్నాయి అని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదే శాల మేరకు ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల నుండి 15 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను సర్పంచ్ ప్రారంభించారు. ఏళ్ల తరబడి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న వార్డు ప్రజలు సిసి రో డ్డు వేయడంతో ఎమ్మెల్యే విజయర మణా రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ పసర్పంచ్ నవీన్, తోపాటు పాలకమండలి సభ్యు లు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటెన్షిప్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 1 (నినాదం) :** ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం మూడవ దశ ప్రారంభమైందని, అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ టి. రామలింగేశ్వర గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం వారు అమలు చేస్తున్న ఈ పథకం యువతకు పెద్ద కంపెనీల్లో పని చేసే అవకాశం కల్పించి,వారి నైపుణ్యాలను పెంచి,భవిష్యత్లో మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ పథకం కింద ఎంపికైన వారికి 6 నుండి 9 నెలల పాటు ఇంటర్న్ షిప్ అవకాశం ఉంటుందని తెలిపారు. నెలకు రూ.9,000 స్టైపెండ్తో పాటు ఒకేసారి రూ.6,000 గ్రాంట్ అందించబడుతుందని తెలిపారు. అలాగే బీమా సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు,10వ తరగతి, ఇంటర్,ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ/పీజీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.12 లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు అధికారిక వెబ్సైట్లో నమోదు చేసుకుని,ఆధార్,మొబైల్, ఈమెయిల్ ద్వారా ధృవీకరణ పూర్తి చేసి,తమ అర్హతలకు అనుగుణంగా గరిష్ఠంగా మూడు ఇంటర్న్ షిప్ అవకాశాలను ఎంపిక చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్: 1800116090 లేదా జిల్లా పరిశ్రమల కేంద్రం, జోగులాంబ గద్వాల్ను సంప్రదించవచ్చని తెలిపారు.

## దుబ్బాకలో అభివృద్ధి పనులు జోరు

18వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**దుబ్బాక,: ఏప్రిల్ 1 (నినాదం) :** ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మార్గదర్శకత్వంలో, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీలో 18వ వార్డు అభివృద్ధి కోసం సీసీ రోడ్ల నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, రోడ్ల వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఇబ్బం



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 2
ఏప్రిల్ 2026


# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -భైంసాలో 'గ్రీవెన్స్ డే'కి పోటెత్తిన ఫిర్యాదుదారులు

**నిర్మల్ ప్రతినిధి, భైంసా: ఏప్రిల్ 01(నినాదం):**
ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న 'గ్రీవెన్స్ డే' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బుధవారం భైంసాలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల, ఐపీఎస్ స్వయంగా పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. తమ సమస్యలను ఎస్పీకి నేరుగా విన్నవించుకునే అవకాశం రావడంతో భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో క్యాంపు కార్యాలయం ప్రాంగణం అంతా ఫిర్యాదుదారులతో కిక్కిరిసిపోయింది.

**ఓర్పుతో సమస్యల విచారణ**



కార్యాలయానికి వచ్చిన ప్రతి ఫిర్యాదుదారుడిని ఎస్పీ జానకి షర్మిల పలకరించి, వారి సమస్యలను ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా విన్నారు. భూ తగాదాలు, కుటుంబ కలహాలు, సివిల్ వివాదాలు మరియు ఇతర వేధింపులకు గురవుతున్న బాధితులు తమ ఆవేదనను ఎస్పీ ముందు ఉంచారు. ప్రజల విన్నపాలను స్వీకరించిన అనంతరం, ఎస్పీ తక్షణమే సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఆయా ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పోలీస్ అధికారులకు కఠిన ఆదేశాలు**
సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. చట్టపరంగా సాధ్యమైనంత త్వరగా సమస్యలను కొలిక్కి తీసుకురావాలని, బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు. "నిర్మల్ పోలీస్.. మీ పోలీస్" అనే నినాదానికి సార్ధకత చేకూర్చేలా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె పేర్కొన్నారు.

**ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**
జిల్లా స్థాయి అధికారి తమ వద్దకే వచ్చి సమస్యలను వినడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి ఇబ్బంది పడేవారమని, ఇప్పుడు నేరుగా ఎస్పీని కలిసి విన్నవించుకునే అవకాశం కల్పించినందుకు వారు డాక్టర్ జి. జానకి షర్మిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన నూతన ఆర్ఎం



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 01 (నినాదం):**
ఆదిలాబాద్ రీజియన్ టీజీఎస్ ఆర్టీసీ (౧+హా=జ) నూతన రీజినల్ మేనేజర్గా బాధ్యతలు చేపట్టిన విజయభాను బుధవారం నిర్మల్ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మల్ డిపో మేనేజర్ కే. పందరి ఆమెకు సాదర స్వాగతం పలికి, శాలువాతో సత్కరించి, పూలమొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు. ఇటీవలి వరకు ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్గా పనిచేసిన భవానీ ప్రసాద్ వరంగల్కు బదిలీ కాగా, ఆయన స్థానంలో వరంగల్ నుండి విజయభాను ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం రీజియన్ పరిధిలోని డిపోల పనితీరును ఆమె పర్యవేక్షిస్తున్నారు.


**డిపో అభివృద్ధిపై సమీక్ష**
ఈ సందర్శనలో భాగంగా విజయభాను నిర్మల్ డిపో అభివృద్ధికి సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిపోలోని వివిధ విభాగాలను సందర్శించి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఆదాయ వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రవాణా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా డిపో పనితీరు మెరుగుపడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీహర్ష, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) రామయ్య, రీజినల్ అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, నిర్మల్ అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) నవీన్ కుమార్ మరియు డిపో సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్సిపల్ చైర్మన్ ఎన్నికకు
# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
### -జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**నిర్మల్ ప్రతినిధి, ఖానాపూర్: ఏప్రిల్ 01 (నినాదం):**
ఈనెల నాలుగవ తేదీన (శనివారం) ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు.
ఈ సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాధితుల ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి



**మంచిర్యాల, ఏప్రిల్ 01 (నినాదం):**
బాధితులు అందించే ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ , పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు లకు ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించడంతో పాటు, పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదును ప్రాముఖ్యతతో తీసుకొని, ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాల వైపు వచ్చే రహదారిలో ఉన్న మంచిర్యాల ఏసీసీ సమీపంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. ప్రమాదాల ప్రధాన కారణాలను గుర్తించి, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు పాటించి, ప్రమాదాల సంఖ్యను తగ్గించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయాలని కూడా సూచించారు.

## టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా కమిటీ ఎన్నిక

**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 01(నినాదం):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా కార్యవర్గా అధ్యక్షులుగా పిట్ట రమేష్,ప్రధాన కార్యదర్శిగా తూండ్ల రాజయ్యల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీ.పీ.సీ.సీ,సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు పిట్ట రమేష్,ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్యలు మాట్లాడుతూ,టీ.పీ.సీ.సీ,సాంస్కృతిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులుగా బుర్రగడ్డ రవి,ఉపాధ్యక్షుడిగా పోలివేణి శ్రీనివాస్,కోశాధికారిగా దాసరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పూసాల రమణాచారి,ముఖ్య సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్,సహాయక కార్యదర్శి బియ్యన్న తిరుపతి,మహిళా విభాగం అధ్యక్షురాలుగా కమేర పద్మ ,ప్రధాన కార్యదర్శి కోండ్ర సునీత,కార్యవర్గ సభ్యులుగా కన్నూరి రాజయ్య,తాండ్ర మహేష్,భర్ల తిరుపతిలను ఎన్నుకున్నామని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. తమ ఆటపాటలతో,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతామని తెలియజేశారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సాగాలి

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 01 (నినాదం):**
జిల్లాలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గ్రామ, వార్డు సభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో భాగంగా, ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వివిధ పథకాల రూపాలలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే వారికి అవసరమగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున నిర్ణీత సమయంలో గ్రామ సభలను ముగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం,



డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కనికి గ్రామంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 1(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల సర్కిల్ పరిధిలోని కనికి గ్రామంలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ నాయకత్వంలో ఎస్.ఐ.లు డి. చంద్రశేఖర్ (కౌటాల), నరేష్ (చింతలమానేపల్లి), పాషా (బెజ్జూర్)తో పాటు సుమారు 40 మంది పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 200 మంది గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడిన పోలీసులు గుడుంబా వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఆన్లైన్ గేమింగ్ వ్యసనం, సైబర్ మోసాల నుంచి రక్షణ చర్యలు, అలాగే "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక గుడుంబా కేసు నమోదు చేసి సుమారు 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా వాహన



తనిఖీలు చేపట్టి సుమారు 70 వాహనాలను పరిశీలించి, పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని కోరారు.

## జిల్లా మహిళా సంఘాలకు అవార్డు లభించడం గర్వకారణం

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 01 (నినాదం):**
జిల్లా మహిళా సంఘాలకు ఇటీవలి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినందుకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ను ఆ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి, అభినందించారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. అవార్డులు సాధించేలా ప్రోత్సహించినందుకు కలెక్టర్ కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 1(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. బుధవారం కాగజ్నగర్ పెద్దవాగు ప్రాంతం నుంచి రెబ్బెన మండలం రాంపూర్ గ్రామానికి ఎలాంటి అనుమతులు, వాహన పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం ఏడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మొదట కాగజ్నగర్ పరిధిలో మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేయగా, అనంతరం ఆసిఫాబాద్ మండలంలోని పెద్దవాగు సమీపంలో ఎస్సై జాడే శ్యామ్రావు, కమలాకర్ నేతృత్వంలోని పోలీసు బృందం మరో నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిత అక్రమ ఇసుక రవాణాపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు



ఉల్లంఘిస్తూ సహజ వనరులను దోపిడీ చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ సభకు ఆహ్వాన పత్రిక... సర్పంచ్ వినూత్న ప్రయోగం

**కాగజ్ నగర్ ఏప్రిల్ 1(నినాదం ):**
గ్రామ సభ అంటే కేవలం చాటింపు వేయడమో లేదా మొక్కుబడిగా నిర్వహించడమో కాదని నిరూపిస్తున్నారు చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ సర్పంచ్ సంతోష్ డోంగ్రి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న గ్రామ సభకు ప్రజలను ఆహ్వానించేందుకు ఆయన ఒక వినూత్న పద్ధతిని ఎంచుకున్నారు. సాధారణంగా శుభకార్యాలకు ఆహ్వాన పత్రికలు పంచడం చూస్తుంటాం. కానీ, గ్రామ సభకు కూడా అంతే గౌరవంగా ఆహ్వాన లేఖలు ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేస్తూ సర్పంచ్ సంతోష్ డోంగ్రి రాష్ట్రంలోనే సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు ఈ మేరకు డబ్బా గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నాడు ఈ ఆహ్వాన లేఖను అధికారికంగా ఆవిష్కరించారు. రేపు ఏప్రిల్ 02 జరగనున్న ఈ గ్రామ సభ ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు



ప్రణాళికలు రూపొందించనున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, రాజకీయ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎంపీఓ అజిత్ ఖాన్



**నిర్మల్ ప్రతినిధి, సారంగాపూర్ ఏప్రిల్ 01 (నినాదం):**
సారంగాపూర్ మండల కేంద్రంలో ప్యారమూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం అలాగే అంగన్వాడీ బిల్డింగ్. నర్సరీ తో పాటు పలు అభివృద్ధి పనులను ఎంపీవో అజీజ్ ఖాన్ పర్యవేక్షించి పనులను వేగవంతం చేయాలని తెలియజేశారు. వీరి వెంట సర్పంచ్ మాక్నూరు వర లక్ష్మి ఉప సర్పంచ్ రాంరెడ్డి కార్యదర్శి మహేందర్ సింగ్ నాయకులు ముత్యంరెడ్డి సాయన్న భూషణ్ రెడ్డిలు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై
## గడపగడపకు సిపిఐ
### -తాండ్ర సదానందం




**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 01(నినాదం):**
రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గడప గడపకు సి.పి.ఐ.పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ, రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చింది అని అన్నారు. అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక కోడ్ లను తీసుకొచ్చిందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ తో ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ప్రభుత్వంగ సంస్థలను ఎల్.ఐ.సి, బ్యాంకులు,టెలికాం,గనులు,చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటీకరణం చేస్తూ ఆదాని అంబానీ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతుందన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తుంది అని అన్నారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష, ప్రజాతంత్ర, పురోగమిశక్తులు కోరుకుంటున్నాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సి.పి.ఐ,లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నాము కావున శ్రేయోభిలాషులు, వ్యాపారులు,కార్మికులు,ఉద్యోగస్తులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు విరాళాలు అందించి పోరాటాల పార్టీ కి చేయూతనివ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మండల కార్యదర్శి పూసాల రమేష్,సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్,విద్యార్థి సంఘ నాయకులు బాలసాని లెనిన్, చంద్రగిరి ఉదయ్,బండారి సదానందం. జోగుల రామ స్వామి, కాదాసి సదయ్య, మాచర్ల లక్ష్మణ్,శంకర్,కల్లేపల్లి రవి, బాలాజీ, పెర్క రాయమల్లు, రాజేష్ పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాలకు విచ్చేయనున్న భక్తులకు విజ్ఞప్తి

**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 01(నినాదం)**
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో జరగబోవు శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు చివరి రోజైన 3 నుండి 4 వ రోజున, రథోత్సవ,మొక్కులు అప్పగించు టకు విచ్చేస్తున్న భక్త జనానికి జూలపల్లి పోలీసు వారి ముఖ్య విజ్ఞప్తి. గుడి ఇరువైపులా వరి పంట.వేయబడింది. ట్రాఫిక్ రెగ్యుల రైజేషన్ లో భాగంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం,జూలపల్లి పోలీసు వారు ఈ క్రింది విధంగా ఆ ఒక్కరోజు వాహనాలను దారి మళ్లించుచున్నారు. భక్తులందరూ పోలీసు వారి కి సహకరించగలరని ఎస్సై సనత్ కుమార్ కోరారు. పెద్దాపూర్ నుండి గుడికి వచ్చే దారి కేవలం ద్విచక్ర వాహనాలకు మాత్రమే కేటాయించామన్నారు. అట్టి రోడ్ గుండా ఆటోలు,కార్లు,ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు వెళ్ళుటకు వీలులేదు భక్తులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చొప్పదండి,భూపాలపట్నం, నాగులపల్లి,చీమలపేట, తేలుకుంట, పెద్దాపూర్ వైపుగా ఆటోలు,ట్రాక్టర్లు, బస్సులు,కార్ల లో వచ్చే భక్తులు పెద్దాపూర్ నుండి జూలపల్లి మీదుగా అబ్బాపూర్ సమ్మక్క గద్దల వద్ద ఉన్నటువంటి పార్కింగ్స్ స్థలానికి చేరుకోవాలన్నారు. రాకపోకల అంతరాయం కలగకుండా దారి మళ్లించినందుకు భక్తులు పోలీసు వారికి సహకరించగలరని కోరారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 2 ఏప్రిల్ 2026

## మళ్లీ అడ్లూరులో ఉద్రిక్తత.. కక్షసాధింపు దాడి?

**కోదాడ,ఏప్రిల్ 1(నినాదం):**



కోదాడ మండలం అడ్లూరు గ్రామంలో రాజకీయ కక్షలు మళ్లీ హింసాత్మకంగా మారాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ కుటుంబ సభ్యుడిపై ప్రత్యర్థి వర్గం దాడి చేసిన ఘటన కలకలం రేపింది.రాత్రి సమయంలో రోడ్డుపై వెళ్తున్న బాధితుడిని అడ్డగించిన దుండగులు ముందుగా కళ్లల్లో కారం చల్లి, అనంతరం రాడ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య ఉన్న పాత విభేదాలే ఈ దాడికి కారణమని సమాచారం. ఘటన అనంతరం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శాంతిభద్రతల కోసం అదనపు బలగాలు మోహరించారు.

## గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి



**చింతపల్లి, ఏప్రిల్ 1 (నినాదం):**

మండలంలోని నసర్లపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య మాట్లాడుతూ పశువులు రైతులకు ముఖ్యమైన ఆస్తి కావడంతో వాటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గాలి కుంటు వంటి వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించడం అత్యవసరమని తెలిపారు.మండల పశువైద్య అధికారి డాక్టర్ భాను కిరణ్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి వ్యాపిస్తే పశువులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని, అందుకే ప్రతి పశు పాలకుడు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ టీకాల ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వలబోతు కాశయ్య, పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ. రాహుల్, గణేష్, శంకర్, రైతులు వెంకటయ్య, మల్లయ్య, తిరుగుళ్ల వెంకటయ్య, జంగిటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**చింతపల్లి, ఏప్రిల్ 1 (నినాదం) :**

మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన ఉడుత హారిక యాదగిరి యాదవ్ కుమార్తె ఇందు పుట్టిన రోజు వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ బిల్యా నాయక్ లు హాజరై చిరంజీవిని ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్,దాసరి తిరుపతయ్య,తిరుమణి పాపయ్య, దకాయితి బచ్చిరెడ్డి,మర్రు శ్రీనివాసరావు,శివర్ల పర్వతాలు,బొడ్డు యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్ రెడ్డి పరమేష్,గంటెల ఆంజనేయులు మెరిక శంకరయ్య,ఉడుత శంకరయ్య,సందె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవం




**మిర్యాలగూడ ఏప్రిల్ 1 (నినాదం ):**

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి మైదానంలో 6 రోజుల నుంచి జరుగుతున్న శ్రీ మహాలక్ష్మి యాగము బుధవారంతో ముగిసింది. శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉదయం 6:30 గంటలకు శరణ్యగతి గద్య అనుసంధానం, ఉదయం 9:30 గంటలకు శ్రీ లక్ష్మీ నారాయణఇష్టి యజ్ఞము, సాయంత్రం 6:30 గంటలకు అంగరంగ వైభవంగా ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.కళ్యాణ అనంతరం పుష్పయాగము అనంతరం బుత్విక్ సన్మానం జరిగింది. మిరియాల ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్) మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ లు త్యాగానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి మహోత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి గందె రాము, బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్య, మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, కార్యదర్శి-2, పోలిశెట్టి ధనుంజయ, రేపాల పురుషోత్తం రెడ్డి, చీదళ్ళ శ్రీనివాస్ (ఆయిల్) గుంటూరు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.వసుంధర ఆలయ సేవా సంఘం సేవకులు పలు సేవలు చేశారు.

## ప్రైవేట్ డ్రైవర్లకు కంటి పరీక్షలు

**పెబ్బేరు, ఏప్రిల్ 1 (నినాదం):**



ప్రైవేట్ డ్రైవర్ల కోసం ప్రత్యేక కంటి పరీక్షల శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పెబ్బేరు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రైవేట్ డ్రైవర్లలో డయాబెటిస్ వ్యాధి ప్రభావంతో కంటి చూపు దెబ్బతినే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించేందుకు ఈ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. మధుమేహం ఉన్న డ్రైవర్లలో కంటి సమస్యలు పెరిగి ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ముందస్తు పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. అవసరమైతే ప్రభుత్వం ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్ సౌకర్యం కూడా కల్పించబడుతుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని ప్రైవేట్ డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ సాగర్,చంద్రశేఖర్, కంటి వైద్యుడు ఖాదర్, హెల్త్ సూపర్వైజర్లు లీలమ్మ, పార్వతి,స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్లు రాజశేఖర్, తిరుపతయ్య గౌడ్, కొండయ్య,ల్యాబ్ ట్రైనింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అనుబంధాలు కనుమరుగు

**-మనుషుల మధ్య ద్వేషం పెరిగి అనుబంధాలు మృగ్యమవుతున్నాయి**

**-రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 1 (నినాదం)** ఆత్మీయ అనుబంధాలు కనుమరుగవుతున్నాయని, మనుషుల మధ్య ద్వేషం పెరిగి అనుబంధాలు మృగ్యమవుతున్నాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిన్నంబావి మండలం చిన్న దగడ గ్రామస్తులతో ఆయన ముచ్చటించారు. ఆధునిక యుగంలో నింగికి శాటిలైట్లు పంపుతున్నప్పటికీ, మనిషి కుటుంబ బంధాలను కాపాడుకోవడంలో వెనుకబడిపోతున్నాడని అన్నారు. సమాజంలో పెరుగుతున్న అంతరాలు, రైతు సమస్యలు, యువత పెడ ధోరణి, ఆత్మహత్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. నాడు తండ్రి మాట కోసం తమ్ముడు, భరతుని క్షేమం కోసం శ్రీరాముడు సంతోషంగా అడవుల బాట పట్టాడని, కుటుంబ గౌరవం కోసం త్యాగాలకు వెనుకాడని గొప్ప సంస్కృతి మనదని మంత్రి గుర్తు చేశారు. కానీ నేడు ఆత్మీయ అనుబంధాలు కనుమరుగవుతున్నాయని, ప్రేమానురాగాల కంటే సంపాదనపై మోజు పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తి కోసం, స్వల్ప లాభాల కోసం తోడబుట్టిన వారి మధ్యే ద్వేషాలు పెరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. నేడు సమాజంలో ఆత్మహత్యలు పెరగడానికి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం కూడా కారణమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు ఇంట్లో పెద్ద దిక్కు ఉండేవారు. కష్టమొస్తే పంచుకోవడానికి, కష్ట సుఖాల్ని పంచుకోవడానికి మనుషులు ఉండేవారు. నేడు ఏకాకి జీవితాల వల్ల చిన్న సమస్య ఎదురైనా తట్టుకోలేక, చర్చించే వారు లేక ఆత్మహత్యల వైపు మళ్లుతున్నారనిపేర్కొన్నారు. అప్పుల బాధ, చిన్నపాటి మనస్పర్థలు ప్రాణాలు తీసుకునేంతపెద్దవి కావని, అందరూ కలిసి ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని ఆయన గ్రామస్తులకు హితోపదేశం చేశారు.మనం నింగిలోకి శాటిలైట్లను పంపుతూ అంతరిక్షాన్ని జయిస్తున్నాం కానీ, అదేఆధునిక కాలంలో నదీ జలాలను పక్కనే ఉన్న పంట పొలాలకు మళ్లించలేకపోతున్నామనిమంత్రి శాస్త్రీయ ప్రగతికి, క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య ఉన్న అంతరాన్ని ఎత్తి చూపారు. రైతులకు భరోసా అందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. సమాజంలో కుటుంబ నైతిక విలువలు క్షీణించే కొద్దీ సామాజిక సంఘర్షణ, సామాజిక అశాంతి పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అందువల్ల సమాజంలో నెలకొన్న అనేక సామాజిక రుగ్మతలను రూపుమాపి ప్రజల్లో వాటిపై అవగాహన కల్పించేందుకు ప్రభాతభేరి అనే సామాజిక చైతన్య కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు

## హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రంగంపల్లిలోని సఖీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 01(నినాదం):**

హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని సఖీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సఖి సెంటర్ లోనే రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.సఖి కేంద్రంలో కౌన్సిలింగ్ అందుకుంటున్న వివిధ జంటలను కలెక్టర్ సఖి సెంటర్ ద్వారా అందుతున్న సేవలు వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని,ఇటువంటి కేసుల పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.సఖీ సెంటర్ కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. సఖి సెంటర్ కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని,వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం చేస్తూ,సఖి సెంటర్ కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల మధ్య మంత్రి జన్మదిన వేడుకలు

**-మినీ గురుకులంలో కేక్ కట్ చేసిన మంత్రి అడ్లూరి..**

**-పాఠశాలను పదవ తరగతి అప్ గ్రేడ్ చేస్తానని హామీ**



**ధర్మారం: ఏప్రిల్ 1 ( నినాదం):**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు మరియు వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తన జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాలలో గిరిజన విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మినీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు నూతన కిచెన్ షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యకు ప్రధాన ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరి చేసిందని మంత్రి అడ్లూరి తెలిపారు. మండలంలోని గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రాజకీయంగా తొలిసారి అవకాశం కల్పించిన ధర్మారం మండలం పై తనకు ప్రత్యేక గౌరవం ఉంటుందని మంత్రి తెలిపారు. గెలిచినా ఓడిన ధర్మారం మండల ప్రజలు తన వెన్నంటి ఉన్నారని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మారం మండలానికి ఇప్పటికే ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాల మంజూరుకి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళతో పాటు పరీక్షలకు హాజరై న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను మంత్రి అందజేశారు. మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టి లోని చిన్నారులకు టెక్ హోమ్ రేషన్ అందించిన సర్పంచ్

**ధర్మారం ఏప్రిల్ 1( నినాదం):**



మండలంలోని పత్తిపాక అంగన్వాడి2 కేంద్రంలో ఈరోజు ఉదయం ఇటుక బట్టి కార్మికుల పిల్లల నలుగురికి మూడేళ్లలోపు టెక్ హోమ్ రేషన్ పౌష్టిక ఆ హారాన్ని గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ పంపిణీ చేశారు అలాగే గర్భిణీ మరియు ఒక ప్రీ ప్రైమరీ పిల్లవాడిని అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నపిల్లలకు బాలింతలకు గర్భిణులకు మంచి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను పాలు బాలమృతం గుడ్లను అందిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు ఐదు సంవత్సరాలలో పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో తప్పకుండా చేర్పించాలని అన్నారు. అంగన్వాడి సెంటర్ కు మూత్రశాలను మంజూరు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వినోద ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న ఉపాధ్యాయులు శ్రీలత శారద సునీల్ అరుణశ్రీ ఆశ కార్యకర్తలు జలజ సరిత మమత కనకదుర్గ బ్రిక్స్ నిర్వాహకులు బద్దశీ మోహన్ రెడ్డి, లచ్చిరెడ్డి ఆయా మల్లమ్మ తల్లిదండ్రులు విద్యార్థులు ఇటికబట్టిల కార్మికులు తదితరులు పాల్గొన్నారు. పత్తిపాక గ్రామంలో అంగన్వాడి వన్ లో ఈరోజు ఉపాధ్యాయురాలు నీలం వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అలాగే గర్భిణులకు బాలింతలకు , అలాగే ఏడు నెలల పిల్లల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు బరువును ప్రతి ఒక్కరికి చూశారు.బాలమృతం పాలు గుడ్లు పంపిణీ చేశారు. అంగన్వాడి టీచర్ నీలం వరలక్ష్మి ఆశ కార్యకర్త జలజ గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గ్రామసభలు

**ఎంపీడీవో హరి సింగ్ నాయక్**



**కోదాడ,ఏప్రిల్ 1(నినాదం):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 9 గంటల నుంచి అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హరి సింగ్ నాయక్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి రూపొందిస్తున్న యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈ గ్రామసభలు కీలకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, పథకాల అమలు తీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం, గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను గ్రామసభలో వివరించాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గ్రామసభలో పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

## ప్రజా నాట్య మండలి అమర చింత మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అమరచింత, ఏప్రిల్ 1, (నినాదం):**

అమర చింత జి ఎస్ పవన్ లో బుధవారం జరిగిన ప్రజా నాట్య మండలి అమర చింత మండల మహాసభలో పిఎన్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాకం అంజన్న,జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఉపాధ్యక్షుడు వెంకట స్వామి ల సమక్షం లో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా: ప్రభాకర్, షేమ్,అధ్యక్షులుగా: వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా అరుణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా సుజ్ఞానం, గోవర్ధన్, సహాయ కార్యదర్శులుగా నాగ రాజు,నరసింహ లతో పాటు మండల కమిటీ సభ్యులుగా వెంకటేష్,చందు, శ్యామ్సన్, విజయ్, తిరుపతి,అంజి,రవిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పెబ్బేరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసనలు


**-పెబ్బేరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసనలు**



**పెబ్బేరు ఏప్రిల్ 01 (నినాదం):**

వనపర్తి జిల్లా పెబ్బేరుపట్టణం: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌక్‌లో బుధవారం బ్లాక్ డే నిరసనలు నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు ప్లేకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు మాట్లాడుతూ, కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు 2022ను వెనక్కి తీసుకోవాలని కోరారు. కేరళ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ లేబర్ కోడ్స్‌ను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానాలు చేసి కార్మికులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాలను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకటయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఉషన్న, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవమ్మ, సిఐటియు నాయకులు మన్నెం, హమాలీ సంఘం నాయకులు బిసన్న రాజు, నాయకులు రమాదేవి, సుజాత, సుగుణ, చిన్నమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి జ్వాలల మధ్య మణికంఠ స్వామి జన్మదిన మహోత్సవ వేడుకలు



**పెబ్బేరు ఏప్రిల్ 01 (నినాదం):**

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తరా నక్షత్రం సందర్భంగా మణికంఠ స్వామి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుష్పాలతో అద్భుతంగా అలంకరించిన స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం స్వామి శరణం అయ్యప్ప నినాదాలతో మారుమోగింది. భజన బృందం సభ్యులు డప్పు,డోలక్, తాళాలతో భక్తి గీతాలు ఆలపించగా, మహిళలు, పెద్దలు కలిసిభక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. భక్తులు సమూహంగా కూర్చొని భజనకీర్తనలు నిర్వహిస్తూ స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అల్పాహారం వితరణ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

